కేజీబీవీని తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

కళాశాలలో రికార్డులను తనిఖీ చేస్తున్న జడ్జి శ్రీనివాస్

మరికల్,/ధన్వాడ, జూలై 13: ధ న్వాడ మండల కేం ద్రంలోని మరికల్, ధన్వాడ కేజీబీవీ పాఠశాలలను శనివారం నారాయణపేట సీనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని, రికార్డులను పరిశీలించారు. ఎస్‌వో రాజ్యలక్ష్మితో మాట్లాడుతూ విద్యార్థుల హాజరు, ఆహార దినచర్యలు, వసతిపై ఆరాతీశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని చెప్పారు. పాఠశాలలో ఫ్యాన్లు, లైట్లు త్వరగా రిపేర్ చేయించాలన్నారు. వసతిగృహాల్లో బాత్‌రూంలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌వో రాజ్యలక్ష్మి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రణాళికలు రూపొందించాలి

- **పేటలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం**
- **నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్**

మక్తల్‌లో ప్రభుత్వ దవాఖానలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మక్తల్, జూలై 13: మక్తల్‌లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కావాల్సిన స్థలాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించి తమదృష్టికి తీసుకువస్తే స్థలాన్ని కేటాయిస్తామని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం మక్తల్ పట్టణంలో పర్యటనకు వచ్చిన కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పలు సమస్యలను తీసుకెళ్లారు. మక్తల్ లో 150 పడకల దవాఖాన, కోర్టు భవనం, సంత ఏర్పాటుకు, రిజిస్ట్రేషన్ కార్యాలయ నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం , గురుకుల పాఠశాలల భవన నిర్మాణాలకు కావాల్సిన స్థలాలను ప్రభుత్వ నుంచి ఇస్తే ఆ స్థలాల్లో భవనాల నిర్మాణాలు చేపట్టేందుకు వీలుంటుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వినతికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. మక్తల్‌లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అధికారులతో కలిసి ప్రణాళికలు సిద్ధం చేయాలని, కార్యాలయాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి చర్యలు చేపడతానని చెప్పారు. అలాగే ఇతర సమస్యలనూ వివరించారు. అనంతరం మక్తల్ ప్రభుత్వ దవాఖానను పరిశీలించారు. రోగుల పట్ల వైద్యులు ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలని, మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. ఆస్పత్రిలో ఏవైనా సదుపాయాలు లేకపోతే వెంటనే తమ దృ ష్టికి తీసుకురావాలని సంబంధిత వైద్యులకు సూచించారు. అనంతరం మక్తల్‌లోని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద, కలెక్టర్ మొక్కలు నాటారు. ఇంటిగ్రేట్ మార్కెట్ భవన సముదాయాన్ని ఇతర కార్యాలయాలకు కేటాయిస్తే అందులో కోర్టు, డిగ్రీ కళాశాల గాని ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉంటుందని ఎమ్మెల్యే కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే ఉన్నతాధికారులతో చర్చించి ఏ కార్యాలయం ఏర్పాటు చేయాలని విషయంపై సమాచారం అందిస్తానని కలెక్టర్ సూచించారు కలెక్టర్ వెంట మక్తల్ తాసీల్దార్ సువర్ణరాజ్, ఎంపీడీవో గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ తదితరులు సిబ్బంది ఉన్నారు.

యుద్ధప్రాతిపదికన రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

- **మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

కాట్రేపల్లి రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్, జూలై 13: మక్తల్ మండలంలోని కాట్రేవ్‌పల్లి, నర్వ మండలం రాయికోడ్ గ్రామాలకు వెళ్లే రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి ఆదేశించారు. ఆయా గ్రామాల ప్రజల అభ్యర్థన మేరకు శనివారం ఉదయం రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాట్రేపల్లి రోడ్‌లో ఎక్కువశాతం ఇటుకబట్టీలు నిర్వహణ ఉన్నందున బట్టీలకు వచ్చే టిప్పర్లు లారీలతో అధిక బరువుతో వె ళ్లడం వల్ల రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారిపోయిందని గ్రామస్తులు ఫిర్యా దు చేయడంతో రోడ్డును పరిశీలించామన్నారు. రోడ్డు పూర్తిస్థాయిలో గుంతలమయంగా మారడం వల్ల ప్రజలు తీవ్రఇ బ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోడ్డును వెంటనే మరమ్మతు చే సి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్య లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పీటీసీ లక్ష్మిరెడ్డి, ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

కోర్టు ఏర్పాటుకుకృషి చేసిన వారికి ధన్యవాదాలు

IN THE COURT OF THE PRL,
DISTRICT JUDGE AT MAHABUBNAGAR
O.S.No.52 of 2020
BETWEEN:
Smt. K. Kavitha … Plaintiff
And
Smt. B. Roopa Rani and others …Dependants
NOTICE
To
D-1: Smt. B. Roopa Rani W/o Late Ravinder Rao, aged 57 years. Occ: Household, R/o. H.No.3-167, Badepally, Jadcherla Mandal. Mahabubnagar District.
WHEREAS the above named Plaintiff had instituted a suit for Specific Performance of Agreement of Sale of Suit Schedule property against you, as Defendant No.1 and the same is coming for your appearance on 25-07-2024 and same is pending before the above said court. Therefore you are here by directed to appear before the above said Hon'ble Court on **25-07-2024 at 10-30 A.M.** in person or through Pleader. Otherwise the matter will be decided as Ex-parte in absence of you.
(BY ORDER OF THE COURT)
D.THIRUPATHI, Advocate.
Jadcherla, Mahabubnagar Dist.
Cell: 9440296189

మాట్లాడుతున్న అడ్వకేట్ దత్తాత్రేయ

మక్తల్, జూలై 13: మక్తల్ పట్టణంలో కోర్టు ఏర్పాటుకు కృషి చేసిన ప్రతిఒక్కరికీ, స్థానిక ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతున్నామని న్యాయవాది దత్తాత్రేయ బృందం అన్నారు. శనివారం ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో దత్తాత్రేయ, రామ్మోహన్, సురేందర్, నరేందర్ సాగర్, మహేశ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల సిబ్బందికి అభినందన

ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న విద్యా కమిషనర్ దేవసేన

పాలమూరు, జూలై 13: స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీకళాశాల అటానమస్ స్టేటస్ అర్హత సాధించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయ్‌కుమార్‌ను హైదరాబాద్‌లో ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఐఏఎస్ దేవసేన శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. అటానమస్ గుర్తింపు పాలమూరు యూనివర్సిటీ పరిధిలో గ్రామీణ ప్రాంతాల మహిళల విద్యాభివృద్ధికి తో డ్పడుతుందన్నారు. భవిష్యత్ అంతా అటానమస్ కాలేజీలదేనని, అందుకే నాణ్యతా ప్రమాణాలు పెంచే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ యాదగిరి, వైస్ ప్రిన్సిపాల్ అమీనాముంతాజ్ జహన్, కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు R. Narsimulu S/o Kankappa, age 27 years, Occ: Business, R/o H.No.4-109, Maddur Village & Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower,** R. Naresh S/o Kankappa, age 21 years, Occ: Business, R/o H.No.4-109, Maddur Village & Mandal, Narayanpet Dist., **Co-Borrowers / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential Open Plot bearing No., constructed in residential plots admeasuring 100.00 Sq.Yrds., out of Sy.No.536/E situated at Maddur Village & Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** 12" Wide Road, **West:** 18" Wide Road, **North:** 18" Wide Road, **South:** 2" Seri & Golla Mogulappa Plot.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Mora Anjilaiah S/o Mora Hanmanthu, age 34 years, Occ: Business, R/o H.No.2-66, Hasnabad Village, Kodangal Mandal, Vikarabad Dist., **Applicant/ Borrower,** (1) Mora Anjilaiah S/o Mora Hanmanthu, age 34 years, Occ: Business, R/o H.No.2-66, Hasnabad Village, Kodangal Mandal, Vikarabad Dist. (2) Mora Venkat Ramulu S/o Mora Hanmanthu, age 25 years, Occ: Business, R/o H.No.2-66, Hasnabad Village, Kodangal Mandal, Vikarabad Dist., **Co-Borrowers / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential plot bearing No., constructed in residential plots admeasuring 200.oo Sq.Yrds., out of Sy.No.1790/B^A/4 situated at Kosgi Village & Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Kosgi to Kodangal Road, **West:** Vendor Remaing Land, **North:** Pothireddypally Krishnaiah Plot, , **South:** Kishan Rao plot.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు D. Laxmi @ D.Bhagyalaxmi W/o Ramesh, age 37 years, Occ: Business, R/o H.No.7-53, Pulmamidi Village & Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential Open plot bearing No.81, constructed in residential plots admeasuring 133.33 Sq.Yrds., out of Sy.No. 248, 249, 250, 251 situated at Maddur Village & Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Plot No.82, **West:** Plot No. 80, **North:** Plot No.104, **South:** 15" wide road.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Korevoni Anitha D/o K. Ramulu W/o M. Praveen Kumar, age 31 years, Occ: Business, R/o H.No.1-42/1, Maddur Village & Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential House bearing No.1-22, constructed in residential plots admeasuring 86.11 Sq.Yrds., out of Assessment No.22 situated at Maddur Village & Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** 3" Seri & Police Quaters, **West:** SC Colony Road, **North:** P3" Seri & J Narsappa House, **South:** Police Station Road.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బీఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం

బాలానగర్, జూలై 13: బాలానగర్‌లో వారం రోజులుగా బీఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం ఏర్పడింది. 44వ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా బాలానగర్‌లోని జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న సర్వీస్ రోడ్లపై ఇండ్లు, వ్యాపార సముదాయాలను తొలగిస్తున్న నేపథ్యంలో కేబుల్‌వైర్లు తెగిపోవడంతో బీఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం ఏర్పడింది. దీంతో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు.

ఆలయ నిర్మాణానికి సిమెంట్ అందజేత

మూసాపేట, జూలై 13 : మండల కేంద్రంలోని గుట్టపై నెలకొన్న రామలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి నలుగురు దాతలు 400బస్తాల సిమెంట్‌ను అందజేశారు. శనివారం వేములకు చెందిన శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, యుగంధర్‌రెడ్డి, గద్వాల గోవింద్‌రెడ్డి ఒక్కొక్కరు 100 బస్తాల సిమెంట్ బస్తాలను ఆలయ కమిటీకి అందజేశారు.

1098ను సద్వినియోగం చేసుకోవాలి

పాటలు పాడుతున్న పోలీస్ బృందం

హన్వాడ, జూలై 13: గ్రామాల్లో బాల్య వివాహాలు చేస్తే 1098కు ఫోన్ చేయాలని ఏఎస్సై సాయిబాబా అన్నారు. శనివారం మండలంలోని పల్లెమోనికాలనీ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో సురక్ష పోలీస్ కళాకారులు విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాలు, చదువు, మద్యం, అమ్మాయిలపై జరుగుతున్న దాడులతో పాటు మరిన్ని కార్యక్రమాలు ఆటాపాటలు, మాటల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్సై సాయిబాబ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్పందన, కానిస్టేబుళ్లు శేఖర్‌గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై డీఎస్పీ సమీక్ష

నారాయణపేట, జూలై13 : పేట సబ్ డివిజన్ కార్యాలయంలో శనివారం పేట డీఎస్పీ ఎన్. లింగయ్య మఖ్తల్, కోస్గి సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులతో పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల ఇన్వెస్టిగేషన్ ఏవిధంగా చేయాలో వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్‌వోపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులను ఛేదించాలన్నారు. కేసు నుంచి చార్జీషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. గంజాయి, గుట్కా, పేకాటపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సీఐలు చంద్రశేఖర్, దస్రునాయక్, ఎస్సైలు భాగ్యలక్ష్మీరెడ్డి, ఎండి నవీద్, అబ్దుల్‌ఖాదర్, బాలవెంకటరమణ, రామ్‌లాల్‌లు పాల్గొన్నారు.

ఘనంగా మౌలాలీ సవారీ

మరికల్, జూలై 13: మండల కేంద్రంలోని హన్మాన్‌వాడలో ఏర్పాటు చేసిన మైలాలీ(లాల్‌బీ) పీర్ల సవారీ శుక్రవారం (శనివారం తెల్లవారుజామున) ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు పీర్ల వద్ద కందూర్లు చేసి మొక్కులు చెల్లించారు. అలాయి ఆడుతూ, బొడ్డెమ్మ వేస్తూ భక్తులు సంబురాలు జరుపుకొన్నారు. పటాకులు కాలుస్తూ, రంగురంగుల పూలతో పీర్లను అలంకరించి సవారీని నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామునపీర్ల సవారీని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మౌలాలీ సవారీ నిర్వహిస్తున్న దృశ్యం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TOURS & TRAVELS
★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

అడ్డాకులలో కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

మూసాపేట, జూలై 13 : అడ్డాకుల మండలంలోని తాసీల్దార్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఏడు మందికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఫలాలను అర్హులందరు పొందాలని కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ మదన్‌మోహన్‌గౌడ్, నాయకులు శ్రీహరి, విజయమోహన్‌రెడ్డి, బుచ్చన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు డీఏలు చెల్లించాలి

సమావేశమైన విశ్రాంత ఉద్యోగులు

మక్తల్, జూలై 13: విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నాలుగు డీఏలను వెంటనే నగదు రూపంలో చెల్లించాలని మక్తల్ నియోజకవర్గం, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గోపాలం అన్నారు. ప్రతి రెండో శనివారం నిర్వహించుకునే సమావేశంలో భాగంగా శనివారం ఉదయం మక్తల్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సమావేశమై డీఏలపై చర్చించాలన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని పలుశాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు భవనాన్ని నిర్మించుకునేందుకు ప్రభుత్వం 300గజాల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇటీవల పదవీ విరమణ పొందిన అరుణ టీచర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రజాప్రతినిధులను అవమానిస్తారా?

- **కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక వర్గానికే ఆహ్వానం**
- **అఖిలపక్ష సమావేశంలో బహుజనుల ఆరోపణ**

అధ్యక్షుడు చెన్నయ్యను అభినందిస్తున్న నాయకులు

హన్వాడ, జూలై 13: ఈనెల 17న మండల కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్ పోస్టర్లలో మండల మాజీ ప్రజాప్రతినిధుల పేర్లు పెట్టకుండా అవమానిస్తారా అని బహుజన మహనీయుల సంఘం మండల అధ్యక్షుడు చెన్నయ్య, బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ బాలరాజు ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రంలోని బహుజన తాజామాజీ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. పండుగ సాయన్న విగ్రహావిష్కరణకు మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను ఎందుకు ఆహ్వానించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఒక వర్గానికి చెందిన వ్యక్తులను ఆహ్వానిస్తూ ఇతర మండలాల కు చెందిన వ్యక్తుల పేర్లు వాల్‌పోస్టర్‌లో పెట్టడం ఎంతవర కు సమంజసమన్నారు. రైతు సేవా సహకార సంఘం ఆవరణలో విగ్రహాన్ని ఏర్పాటు చేసి సంఘం చైర్మన్, వైస్ చైర్మన్లను ఆహ్వానించకపోవడం అవమానకరమన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో 17న మండల కేంద్రంలో మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేస్తామన్నారు. నేడు అన్ని కులసంఘాల నాయకులతో సమావేశం నిర్వహిస్తామని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండల బహుజన మహనీయుల మండల కమిటీని ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్, వైస్‌చైర్మన్ వెంకటయ్య, కృష్ణయ్యగౌడ్, ముడా మాజీ డైరెక్టర్ బాలయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, మాజీ వైస్‌ఎంపీపీ లక్ష్మయ్య, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు హరిచందర్, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, మాజీ సర్పంచులు వెంకన్న, లక్ష్మీనారాయణ, శంకర్ జంబులయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం..

డ్రైనేజీని పరిశీలిస్తున్న ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 13: పట్టణంలోని 49వ వార్డులో శనివారం మున్సిపల్ చైర్మన్ ఆ నంద్‌గౌడ్ పర్యటించారు. కాలనీలో డ్రైనేజీ సమస్య వల్ల ప్ర జలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక కౌన్సిలర్ పుష్పవతి పేర్కొన్నారు.

త్వరలోనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వ్యాధులు ప్రబలకుండా కాలనీని పరిశుభ్రంగా ఉంచుకోవాలని చైర్మన్ సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణమోహన్ ఉన్నారు.

అదుపుతప్పిన మద్యం లారీ

చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన వాహనం

మూసాపేట, జూలై 13 : మండలంలోని కొమ్మిరెడ్డిపల్లి శివారులో జాతీయ రహదారిపై వెళ్తున్న మద్యం లారీ అదుపుతప్పి చెట్లపొదల్లోకి వెళ్లింది. శనివారం తెల్లవారుజామున రూ.25లక్షల విలువ చేసే మద్యం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పెబ్బేర్ మండలంలోని రంగాపురం నుంచి మెదక్‌కు వెళ్తున్న లారీ అదుపు తప్పినట్లు జడ్చర్ల ఎక్సైజ్ సీఐ విప్లవరెడ్డి తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఎక్సైజ్ ఎస్సై నాగరాజు బందోబస్తు మధ్య వేరే వాహనంలోకి మద్యాన్ని తరలించినట్లు తెలిపారు.

జాజాపూర్‌లో వాలీబాల్ పోటీలు

వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్

నారాయణపేట రూరల్, జూలై 13 : పేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం డీఎస్ వాలీబాల్ అకాడమీ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను గ్రామ మాజీ సర్పంచ్ కోట్ల సుగంధమ్మజగన్మోహన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. బాలుర విభాగంలో అఖిల్అండ్‌టీం జాజాపూర్ ప్రథమ, బాలికల విభాగంలో దత్తమ్మఅండ్‌టీం గుండుమాల్ ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. విజేతలకు నిర్వాహకులు మెడల్‌ను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పీడీ నర్సింహులు, డీఎస్‌వో భానుప్రకాశ్, రిటైర్డ్ పీఈటీ నర్సిములు, నరేశ్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, పీఈటీలు సాయినాథ్, రాజశేఖర్, రత్నయ్య, అనంతసేన, అక్తర్, రమేశ్, వెంకటప్ప, కనకప్ప, వెంకటప్ప, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధి దాతలకు సన్మానం

ధన్వాడ, జూలై 13: ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేసిన దాతలను శనివారం కళాశాల ప్రిన్సిపాల్ నారాయణగౌడ్ శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నారాయణగౌడ్ మాట్లాడుతూ కళాశాలకు బీరువా, టేబుల్, కుర్చీలు , ఫ్యాన్లను వితరణ చేసిన హన్మాన్ టైలర్ లక్ష్మణ్, కళాశాల అడ్మిషన్లకు గ్రామాల్లో తిరిగి ప్రచారం నిర్వహించి, విద్యార్థులను అడ్మిషన్ చేయించిన ఇర్ఫాన్, వీరేశ్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు బాలకృష్ణ, కుర్మయ్య, అరుణ, కృష్ణవేణి, శ్రీనివాస్, పూజా, నందిని, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

గోరింటాకు వేడుకలు

గోరింటాకుతో మహిళలు

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 13: మహబూబ్‌నగర్‌లోని పాలమూర్ రెడ్డి సేవా సమితి మహిళా విభాగం అధ్వర్యంలో బీకే రెడ్డి కాలనీ బాలికల వసతి గృహంలో శనివారం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసం మహిళలకు ప్రత్యేకం. ఈ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల అనారోగ్య సమస్యలను తొలగించి ఆరోగ్యాన్ని కాపాడుతుందని రెడ్డి సేవాసమితి మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లు సరస్వతి తెలిపారు. కార్యక్రమంలో శోభ, వనజ, సునీత, శ్రీలత, అనిత, వరలక్ష్మి, శ్వేత, రమా, హేమలత, నర్మద, పద్మ పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచాలి

జడ్చర్లటౌన్, జూలై 13: సర్కారు బడుల్లో ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన అందించి విద్యార్థుల సంఖ్యను పెంచాలని జడ్చర్ల ఎంఈవో మంజులాదేవి అన్నారు. జడ్చర్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 70మంది ఉపాధ్యాయులు పదోన్నతి, బదిలీపై వెళ్తున్న తరుణంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం జడ్చర్లలోని ప్రేమ్‌రంగా గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ, వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 70మంది ఉపాధ్యాయులను ఎంఈవో శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, జీహెచ్‌ఎంలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

జ్ఞాపికలు అందజేస్తున్న హరినారాయణ భట్టడ్

ఊట్కూర్, జూలై13: మండలంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఊట్కూర్ శాఖ చేస్తున్న సేవలు అభినందనీయమని క్లబ్ జిల్లా అధ్యక్షుడు హరినాయణభట్టడ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో లయన్స్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంశీ నచ్చికేత్‌రెడ్డి, కార్యదర్శిగా వసంత్‌కుమార్, కోశాధికారిగా నర్సింహరాజ్‌గౌడ్‌తో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఆత్మారాం ఎక్బోటే, ఎల్కోటి జనార్దన్‌రెడ్డి, సూర్యప్రకాశ్‌రెడ్డి, తిమ్మారెడ్డి, హన్మంతు, శంకర్, దోమ సుధాకర్, విజయసింహరెడ్డి పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

పాలమూరు, జూలై 13: ఈనెల 21న గురుపౌర్ణమి సందర్భంగా మహబూబ్‌నగర్ ఉమ్మడి టీఎస్‌ఆర్టీఎస్ ద్వారా అరుణాచలంలోని అరుణచలేశ్వరుని దర్శనానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు మహబూబ్‌నగర్ ఆర్ఎం శ్రీదేవి తెలిపారు. ఈ సౌకర్యాన్ని ఉమ్మడి జిల్లా ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 19తేదీ రాత్రి మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి బయలుదేరనున్నట్లు తెలిపారు. బుకింగ్ వివరాలకు www.tsrtconline.inను సందర్శించాలని సూచించారు. మిగితా సమాచారం కోసం మహబూబ్‌నగర్ 9441162588, 7382827102, నాగర్‌కర్నూల్ 8309214790, 7382827638లను సంప్రదించాలని పేర్కొన్నారు.

తాటికొండలో 30గొర్రెల అపహరణ

భూత్పూర్, జూలై 13 : మండలంలోని తాటికొండ గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 30 గొర్రెలు అపహరణకు గురైనట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఎస్సై మాట్లాడుతూ తాటికొండ గ్రామానికి చెందిన చిన్నసాయిలు, బీరప్ప ఇద్దరి గొర్రెల మంద గ్రామ శివారులో ఉండగా వర్షం కురియడంతో పక్కనే నిద్రించడంతో గుర్తు తెలియని వ్యక్తులు 30 గొర్రెలను అపహరించినట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.